తెలంగాణ శాసనసభ తెలుగు దినపత్రిక
దినపత్రికలో
అన్ని రకాల ప్రకటనలు
అడ్వర్టైజ్మెంట్స్ మరియు
వార్తల కోసం
సంప్రదించండి: 9100900931

TELANGANA SHASANA SABHA TELTEL/2016/68867

# తెలంగాణ శాసనసభ
తెలుగు దినపత్రిక

Published from Hyderabad,Rangareddy,Nalgonda,Mahabubnagar, Khammam,

తెలంగాణ | సంపుటి : 02 | సంచిక : 202 | ఎడిటర్ : పోలగోని రాజేష్ | శుక్రవారం 27 డిసెంబర్ - 2024 | పేజీలు : 8 | వెల : 04/-

ఇకపై బెనిఫిట్ షోలు ఉండవు

## సినీ ప్రముఖులకు తేల్చి చెప్పిన సీఎం



- తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి భేటీలో సినీ ప్రముఖులు
- సుమారు 50 మందికి పైగా సినీ ప్రముఖులు సమావేశం
- చిత్ర పరిశ్రమ అభివృద్ధి,సమస్యల పరిష్కారంపై చర్చ
- మాదకద్రవ్యాల నియంత్రణపై అవగాహన,
- అభిమానుల్ని కంట్రోల్ చేసుకోవాల్సిన బాధ్యత సెలబ్రిటీలదే
- హైదరాబాద్ ప్రపంచ సినిమా రాజధాని కావాలి

**శాసనసభ / హైదరాబాద్ :** ఇకపై బెనిఫిట్ షోలు ఉండవని సీఎం రేవంత్ రెడ్డి సినీ ప్రముఖులకు తేల్చి చెప్పారు. అసెంబ్లీలో ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటామని తెలిపారు. శాంతిభద్రతల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదన్నారు. ప్రభుత్వం ఇండస్ట్రీతోనే ఉంటుందన్నారు. అభిమానుల్ని కంట్రోల్ చేసుకోవాల్సిన బాధ్యత సెలబ్రిటీలదేనని అన్నారు. తెలంగాణ అభివృద్ధిలో పరిశ్రమ సామాజిక బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. మాదకద్రవ్యాల నియంత్రణపై అవగాహన, మహిళా భద్రతపై ప్రచారంలో సినీ ప్రముఖులు చొరవ చూపాలన్నారు.ఆలయ పర్యటకం, ఎకో టూరిజంను ప్రచారం చేయాలని ఆదేశించారు. ఇన్వెస్ట్‌మెంట్ల విషయంలోనూ ఇండస్ట్రీ సహకరించాలని కోరారు. ఇకపై బౌన్సర్లపై సీరియస్‌గా ఉంటామని హెచ్చరించారు. హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ కేంద్రంగా ఈ సమావేశం జరిగింది. ఈ భేటీలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు ఆధ్వర్యంలో సుమారు 50 మంది సినీ ప్రముఖులు సీఎంతో సమావేశమయ్యారు.**సినీ పరిశ్రమ సమస్యలపై మంత్రివర్గ ఉపసంఘం :** సినీ పరిశ్రమలో సమస్యల పరిష్కారానికి మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటుకు తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. టికెట్ ధరలు, బెనిఫిట్ షోలపై చర్చించి నిర్ణయించాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. అలాగే సినీ పరిశ్రమ సమస్యలపై చర్చించి నిర్ణయించాలన్నారు. సినీ పరిశ్రమ తరఫున సీఎంకు తెలుగు చలనచిత్ర వాణిజ్య మండలి వినతి పత్రం అందించింది.**మీడియాతో మాట్లాడిన ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు :** హైదరాబాద్‌ను సినీ పరిశ్రమకు అంతర్జాతీయ హబ్‌గా చేసేందుకు చర్యలు తీసుకుంటామని ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు తెలిపారు. మిగతా »»4లో




## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కన్నుమూత

**శాసనసభ / డెస్క్ :** భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కన్నుమూశారు. తీవ్ర అనారోగ్యంతో గురువారం రాత్రి ఢిల్లీలోని ఎయిమ్స్ లో చేరిన ఆయన. పరిస్థితి విషమించడంతో తుదిశ్వాస విడిచారు. మన్మోహన్ వయసు 92 సంవత్సరాలు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత అయిన మన్మోహన్ 2004 నుంచి 2014 వరకు పదేళ్ల పాటు ప్రధానమంత్రిగా వ్యవహరించి యూపీఏ-1, యూపీఏ-2 ప్రభుత్వాలను నడిపించారు. 13వ భారత ప్రధానిగా వ్యవహరించిన మన్మోహన్ సింగ్. దేశంలోని గొప్ప ఆర్థికవేత్తల్లో ఒకరిగా పేరుపొందారు. దేశంలో అనేక ఆర్థిక సంస్థరణల రూపకర్తగా గుర్తింపు తెచ్చుకున్నారు. 1982-85 మధ్య కాలంలో ఆయన రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) గవర్నర్ గా వ్యవహరించారు. మన్మోహన్ సింగ్ దేశ విభజనకు ముందు పాకిస్థాన్ లో 1932 సెప్టెంబరు 26న జన్మించారు. విభజన సమయంలో ఆయన కుటుంబం భారత్ కు వచ్చేసింది. మన్మోహన్ సింగ్ కు భార్య గురుశరణ్ కౌర్, ముగ్గురు కుమార్తెలు (ఉపీందర్, దమన్, అమృత్ సింగ్) ఉన్నారు.

## సీఎం మీటింగ్ లో జరగనివి కూడా జరిగినట్టు వార్తలు వేస్తున్నారు



- నేడు సీఎం రేవంత్ రెడ్డితో టాలీవుడ్ ప్రముఖుల సమావేశం
- బెనిఫిట్ షోలు, టికెట్ రేట్ల పెంపు ఇక కుదరని రేవంత్ అన్నట్టు వార్తలు
- పోలీసులు తొక్కిసలాట వీడియోలు వేసి చూపించినట్టు కథనాలు
- ఈ కథనాలను ఖండించిన దిల్ రాజు
- సీఎంతో సమావేశంలో ఎక్కడా నెగెటివిటీ లేదని స్పష్టీకరణ

»»4లో

**శాసనసభ / హైదరాబాద్ :** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డితో తెలుగు చిత్ర పరిశ్రమ పెద్దల సమావేశంపై మీడియాలో వస్తున్న కొన్ని కథనాల పట్ల ప్రముఖ నిర్మాత, ఎఫ్ డీసీ చైర్మన్ దిల్ రాజు అసంతృప్తి వ్యక్తం చేశారు. సీఎంతో భేటీ అయిన తరువాత పలు మాధ్యమాల్లో ఫేక్ వార్తలు ప్రసారం అవుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం మీటింగ్ లో అసలు జరగనివి కూడా జరిగినట్టు వార్తలు వేస్తున్నారని దిల్ రాజు మండిపడ్డారు.

## సినిమా వారిని భయపెట్టి మంచి చేసుకోవాలనుకోవద్దు:

### రేవంత్ రెడ్డిపై హరీశ్ రావు ఆగ్రహం

- శ్రీతేజ్‌ను పరామర్శించిన హరీశ్ రావు, బీఆర్ఎస్ నేతలు
- శ్రీతేజ్ తండ్రి భాస్కర్‌కు మనోధైర్యం ఇవ్వాలని కేసీఆర్ ఆదేశించారని హరీశ్ వెల్లడి
- సంధ్య థియేటర్ ఘటనను ప్రభుత్వం రాజకీయం చేస్తుందని విమర్శ

మిగతా »»4లో




## 2028 నాటికి ఆర్థిక ప్రగతిలో భారత్ మూడో స్థానం



- వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కోసం కేంద్రం కృషి
- 112 జిల్లాల్లోని 500 బ్లాకుల్లో సంపూర్ణత అభియాన్ కార్యక్రమాల అమలు
- నారాయణపేట పర్యటనలో కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

మిగతా »»4లో

## నా మార్గదర్శిని కోల్పోయాను: రాహుల్ గాంధీ

- మాజీ ప్రధాని మన్మోహన్ కన్నుమూత
- తన గురువు ఇక లేరంటూ రాహుల్ గాంధీ ట్వీట్
- మన్మోహన్ కుటుంబానికి ప్రగాఢ సంతాపం



**ఢిల్లీ / శాసనసభ :** కాంగ్రెస్ పార్టీ కురువృద్ధుడు, మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల లోక్ సభలో విపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ స్పందించారు. మన్మోహన్ మృతితో తాను ఒక గురువును, మార్గదర్శిని కోల్పోయానంటూ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ విషాద సమయంలో మన్మోహన్ సింగ్ అర్ధాంగికి, ఇతర కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలియజేసుకుంటున్నానని రాహుల్ గాంధీ ట్వీట్ చేశారు. మిగతా »»4లో

## గ్రూప్-1 ఫలితాలకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్




**శాసనసభ/ హైదరాబాద్ :** గ్రూప్1 అభ్యర్థులకు హైకోర్టులో మరోసారి చుక్కెదురైంది. రిజర్వేషన్లు తేలేంత వరకు గ్రూప్-1 ఫలితాలను ఆపాలంటూ దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు ధర్మాసనం కొట్టివేసింది.రిజర్వేషన్లతో పాటు పలు అంశాలపై అభ్యంతరాలతో గ్రూప్-1 అభ్యర్థులు ఆశ్రయించారు. గ్రూప్-1 ఫలితాలను ఆపాలన్న అభ్యర్థుల పిటిషన్‌ను గురువారం విచారించిన హైకోర్టు పిటిషన్‌ను కొట్టివేస్తూ నిర్ణయం తీసుకుంది. హైకోర్టు తీర్పుతో గ్రూప్1 ఫలితాలకు ఆటంకం తొలగినట్లైంది. జీవో నెంబర్ 29తో పాటు రిజర్వేషన్లపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ గ్రూప్-1 »»4లో



## ఇండ్లు ఇస్తాం,నీళ్ళు ఇస్తాం

**శాసనసభ/ హైదరాబాద్ :** ఇండ్లు ఇస్తాం,నీళ్ళు ఇస్తాం,ఇంటి నిర్మాణానికి రూ 5 లక్షలు ఇస్తాం మీకు నచ్చిన రీతిలో నిర్ణయించుకోండి అంటూ రెవిన్యూ,సమాచారం పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి బరోసా ఇచ్చారు.అశ్వారావుపేట నియోజక వర్గం విస్తృత పర్యటనలో భాగంగా గురువారం స్థానిక ఎమ్మెల్యే ఆదినారాయణ,ఎంపీ రామ సహాయం రఘు రామిరెడ్డి తో సహా ఆయన అశ్వారావుపేట మండలం,ఊట్లపల్లి - మద్ది కొండ ప్రధానమంత్రి సడక్ యోజన రహదారి లో కేసప్పగూడెం సమీపంలో 2023 - 2024 ఆర్థిక సంవత్సరం నిధులతో రూ.3 కోట్లు 65 లక్షల వ్యయం తో నిర్మించనున్న వంతెనకు శంకుస్థాపన చేసారు.ఈ సందర్భంగా కేసప్పగూడెం గ్రామస్తులు మా పంచాయితీ ని మున్సిపాల్టీలో విలీనం చేయొద్దని,వాగొడ్డుగూడెం కాలనీ వాసులు మంచినీటి సౌకర్యం కల్పించాలని,తిమ్మాపురం వాసులు మా ఇండ్లు సర్వే చేయలేదని పిర్యాదు చేసారు. మిగతా »»4లో

## ఇజ్రాయిల్ దాడిలో ఐదుగురు పాలస్తీనియన్ జర్నలిస్టులు మృతి




**శాసనసభ / డెస్క్ :** గాజాస్ట్రిప్‌లో ఆస్పత్రి ఎదుట ఇజ్రాయిల్ జరిపిన దాడిలో ఐదుగురు పాలస్తీనా జర్నలిస్టులు మరణించినట్లు ఆరోగ్య మంత్రి గురువారం ప్రకటించారు. నుస్రత్ శరణార్థి శిబిరంలో నిర్మిస్తున్న అల్-అవ్దా ఆస్పత్రి వెలుపల ఓ కారుపై ఇజ్రాయిల్ దాడి చేసింది. స్థానిక ఖుద్స్ న్యూస్ నెట్‌వర్క్‌కి చెందిన పాలస్తీనా జర్నలిస్టులు ఆ కారులో ఉన్నారని, దాడి వార్తలను కవర్ చేస్తున్నారని అన్నారు. అయితే హమాస్ బృందం లక్ష్యంగా దాడులు జరిపామని ఇజ్రాయిల్ ఆర్మీ చెప్పుకొచ్చింది.గాజాపై ఇజ్రాయిల్ దాడులు ప్రారంభమైనప్పటి నుండి ఇప్పటి వరకు సుమారు 130 మంది పాలస్తీనా జర్నలిస్టులు మరణించారని జర్నలిస్టుల భద్రతా కమిటీ ఓ ప్రకటనలో తెలిపింది. యుద్ధం ప్రారంభమైనప్పటి నుండి ఇజ్రాయిల్ విదేశీ జర్నలిస్టులను గాజాలోకి ప్రవేశించకుండా అడ్డుకుంది.

## ఆరు గ్యారెంటీలను అటకెక్కించి,ఏడో గ్యారెంటీగా 'ఎమర్జెన్సీ'ని సిఎం అమలు చేస్తున్నారు

**శాసనసభ/ హైదరాబాద్ :** బిఆర్ఎస్ సీనియర్ నేత, ఎస్సి, ఎస్టి కమిషన్ చైర్మన్‌గా పనిచేసిన డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను అక్రమంగా అరెస్టుచేయడం దుర్మార్గమైన చర్య అని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పేర్కొన్నారు.ఇందిరమ్మ రాజ్యంలో ఆరు గ్యారెంటీలను అటకెక్కించి, ఏడో గ్యారెంటీగా 'ఎమర్జెన్సీ'ని ముఖ్యమంత్రి అమలు చేస్తున్నారని అన్నారు. ఎన్నికల ప్రచారంలో దళిత, బహుజన వర్గాలకు కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలు కోసం బిఆర్ఎస్ తరఫున ప్రశ్నిస్తున్నందుకే ఎర్రోళ్లపై కక్షగట్టి అక్రమ కేసులతో వేధించాలని చూస్తున్నారని ఆరోపించారు. కనీసం నోటీసు కూడా ఇవ్వకుండా తెల్లవారుజామున ఎర్రోళ్ల ఇంటికి వెళ్లి ఆయన కుటుంబసభ్యులను భయభ్రాంతులకు గురిచేయడాన్ని కెటిఆర్ తీవ్రంగా ఖండించారు. మిగతా »»4లో



## కంబాలపల్లి జంగయ్య కుటుంబానికి అండగా ఉంటా
### కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్
## 5 వేలు ఆర్థిక సాయం అందజేత



**యాచారం శాసన సభ న్యూస్ ( డిసెంబర్ 26):.** మండల పరిధిలో మాల్ మార్కెట్ లో కంబాలపల్లి జంగయ్య కుటుంబానికి అండగా ఉంటానని కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ భరోసా ఇచ్చారు. గురువారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జంగయ్య అనారోగ్యంతో కొంతకాలంగా బాధపడుతూ మృతి చెందాడు . ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి,5 వేలు ఆర్థిక సాయం అందించారు. మాల్ లో గ్రామ ప్రజలకు, ఏ ఆపద వచ్చి నా ముందుండి వారి సమస్యలపై పరిష్కారం కోసం కృషి చేస్తున్నాడు. పెళ్లిలకు, అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందించడంలో గ్రామ ప్రజలు బట్టు శ్రీనివాసును అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొల్లపల్లి భాస్కర్ గౌడ్, దేరంగుల శివలింగం, సభావత్ కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మద్ది జంగయ్య మృతి తీరని లోటు
### ఆయన కుటుంబానికి 10 వేలు ఆర్థిక సాయం అందజేత



**యాచారం శాసనసభ న్యూస్ ( డిసెంబర్ 26):.** మండల పరిధిలో చింతుల్ల గ్రామానికి చెందిన మద్ది జంగయ్య కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. గురువారం చింతుల్ల గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ సత్యపాల్, మాజీ గ్రామ అధ్యక్షుడు అంకనీ ఈశ్వర్, గంధం శ్రీనివాస్, కే చంద్రమౌళి, వై శ్రీకాంత్, డి కుమార్, ఎం రాజయ్య, ఎంపీ నరసింహ, ఎం విక్రమ్ ఆయన కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఆయన భార్యకు 10, వేలు ఆర్థిక సాయం అందించారు. సీనియర్ కార్యకర్త చనిపోవడం బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటని నేతలు పేర్కొన్నారు. ఏ ఆపద వచ్చిన ఆర్థికంగా ఆదుకుంటామని నేతలు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ రాష్ట్ర కార్య సమితి సభ్యులుగా
## దొంతగోని శివకృష్ణ నియామకం
### ఏబీవీపీ రాష్ట్ర అధ్యక్షులు జానారెడ్డి ప్రకటన




**యాచారం శాసనసభ న్యూస్ ( డిసెంబర్ 26):.** మండల పరిధిలో మాల్ గ్రామానికి చెందిన ఏబీవీపీ రాష్ట్ర కార్య సమితి సభ్యులుగా దొంతగోని శివకృష్ణను సిద్ధిపేటలో ఏబీవీపీ 43వ రాష్ట్ర మహాసభలో ఏబీవీపీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ జానారెడ్డి ప్రకటించారు. ఆయనకు నియామక పత్రాన్ని శివకృష్ణకు అందించారని ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... నిరంతరం విద్యార్థి సమస్యల పైన ఉద్యమాలు నిర్వహిస్తున్నానని తెలిపారు. సంఘం ఆదేశాల మేరకు ఏ పని అప్పజెప్పిన తూచా తప్పకుండా చేస్తానని అన్నారు. ఏబీవీపీ రాష్ట్ర కార్య సమితి సభ్యులుగా పదవి బాధ్యతలు నాపై నమ్మకంతో ఇచ్చినందుకు రాష్ట్ర నాయకత్వానికి ధన్యవాదములు తెలిపారు.

## నిశ్చితార్థ వేడుకల్లో బిఆర్ఎస్ పార్టీ దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్



**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 26 :** చింతపల్లి మండల కేంద్రము లోని జి.పి రెడ్డి పంక్షన్ హాల్ లో జరిగిన వింజమూరు గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఆరెకంటి పద్మ - జంగయ్య కుమార్తె సౌజన్య -రవి కుమార్ నిశ్చితార్థ వేడుకల్లో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ హాజరై కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ నాయకులు దండేటికార్ ప్రసాద్,రమావత్ బిచ్య నాయక్,సిమర్ల శ్రీను కృష్ణ యాదవ్,నల్ల శంకర్,నాగిళ్ల బాలయ్య,మిడిదొడ్డి లక్ష్మయ్య,మిడిదొడ్డి యాదయ్య,నిమ్మ శంకరయ్య,ఆరెకంటి మురళి,ఆరెకంటి కుమార్,ఆరెకంటి భార్గవ్,ఆరెకంటి యాదయ్య,ఆరెకంటి కోటేష్,రవి,కర్నాటి లక్ష్మయ్య,కంబాలపల్లి రామకృష్ణ,పొలె చిన్నా,ఆరెకంటి పృథ్వి రాజ్,తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి పథకానికి విరాళాలు సేకరించిన సూర్య తేజ్ భట్,ధరణి తేజ్ భట్
### చిన్నారులను సన్మాంచిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు నరేందర్ రెడ్డి.



**తుర్కయంజాల్, డిసెంబర్ 26,(శాసన సభ) :** సీఎం సహాయ నిధి కొరకు విరాళాలు సేకరిస్తున్న మాంచెస్టర్ గ్లోబల్ స్కూల్లో 8, 6వ తరగతి చదువుతున్నకూరపాటి సూర్య తేజ్ భట్, కూరపాటి ధరణి తేజ్ భట్ (అన్నా, చెల్లెలు)లను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలోనూ ఈ చిన్నారులు కేరళలో తుఫాన్లు సంభవించినప్పుడు విరాళాలు సేకరించి ఆ స్కూల్ యాజమాన్యానికి అందించడం జరిగిందని, ప్రతి పౌరుడూ సమాజం పట్ల బాధ్యతగా ఉండాలనిఆయన సూచించారు. పిల్లలు చేస్తున్నమంచి పనిని అభినందించి ఆశీర్వదించారు. చిన్నారులు సేకరించిన విరాళాన్ని త్వరలోనే సీఎం రేవంత్ రెడ్డికి చిన్నారులు అందజేస్తారని తెలిపారు. విద్యార్థులను వెన్నంటి ప్రోత్సాహిస్తున్న తల్లిదండ్రులైన కూరపాటి నరసింహారాజు, గీతాస్రవంతిని నరేందర్ రెడ్డి అభినందించారు.

## నేర్మట నుండి శేరిగూడెం లింకు రోడ్డును బాగు చేయాలి:
### సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనుంజయ
### గ్రామీణ ప్రాంతాల్లో లింకు రోడ్లకు నిధులు మంజూరు చేయాలి



**చండూర్ డిసెంబర్ 26 (శాసనసభ న్యూస్) :** నేర్మట నుండి శేరిగూడెం రోడ్డు బాగు చేయాలని, తక్షణమే ఈ రోడ్డుకు నిధులు మంజూరు చేయాలని సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. గురువారం సిపిఎం నాయకులు,గ్రామస్తులతో కలిసి ఈరోడ్డుని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నేర్మట నుండి శేరిగూడెం రోడ్డు బాగు చేయకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. ఈ రోడ్డు వెంట 200 కుటుంబాల రైతులకు ఈ రోడ్డు అవసరమని, ఈ రోడ్డు అధ్వానంగా తయారు కావడంతో ఈ దారి వెంట నడవాలంటే బిక్కుబిక్కు మంటూ భయపడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ గ్రామానికి చుట్టు పక్కల ప్రాంతాలైన పుల్లెంల, లెంకలపల్లి, శేరిగూడెం, గొల్లగూడెం గ్రామాలకు లింకు రోడ్లు లేకపోవడంతో ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన అన్నారు. అదేవిధంగా వేరే ప్రాంతాల నుండి వచ్చిన పాదాచారులకు కూడా ఈ లింకు రోడ్లు బాగు చేయకపోవడంతో ఈ దారి వెంట నడవాలంటే తీవ్ర భయాందోళనకు గురవుతున్నారని ఆయన అన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం రోడ్ల మరమ్మతులకు నిధులు మంజూరు చేసి, ఈ రోడ్లను బాగు చేయాలని ఆయన ప్రభుత్వానికి కోరారు. లేనియెడల గ్రామ ప్రజలందరినీ ఏకం చేసి ఈ రోడ్డు బాగు చేసే వరకు పోరాటం కొనసాగిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఈరటి వెంకటయ్య, బల్లెం స్వామి, బొమ్మరగొని యాదయ్య, గుయ్యని పందు, గ్రామ ప్రజలు ఈరటి శ్రీశైలం, రాములు, లక్ష్మయ్య, ఈరటి యాదయ్య, సైదులు, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప 33 వ మండల మహా పడిపూజ





**చండూర్ డిసెంబర్ 26 (శాసనసభ న్యూస్):** చండూరులోని స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయంలో గురువారం 33 వ మండల మహా పడిపూజ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పడిదాత చిలుకూరి రామ్మూర్తి గురుస్వామి (18వ పడి) అన్నదాత గంగిశెట్టి మారయ్య అండ్ సన్స్, పంచామృతం దాత గంట విజయ్ ముదిరాజ్ స్వామి, భజన బృందం దాతలు గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు పాఠశాల డైరెక్టర్ సరికొండ వెంకన్న గౌడ్ స్వామి, అలంకరణ దాత ఎఫ్.ఎస్.సి.ఎస్ చైర్ పర్సన్, కౌన్సిలర్, సన్ షైన్ పాఠశాల యజమాని కోడి వెంకన్న,సుష్మ దంపతులు, స్వాములకు నిత్య అన్నదాత బొబ్బల వెంకటరామ్ రెడ్డి (టామ్ రెడ్డి). ఉదయం గణపతి పూజ, అయ్యప్ప స్వామికి అభిషేకాలు అంగరంగ వైభవంగా చేపట్టారు. పడిదాత చిలుకూరి రామ్మూర్తి తో పాటు పాల్వాయి శ్రవణ్ కుమార్ రెడ్డిని ఇతర దాతలను గురు స్వాములు ఘనంగా సత్కరించారు. పడిపూజ మహోత్సవం తంత్రి గురుస్వామి ప్రదీప్, గురుస్వామి రాపోలు విగ్నేష్ చేత జరిగింది. గోవిందు యాదగిరి గురుస్వామి ఆధ్వర్యంలో ఆలపించిన భక్తి గీతాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఆలయ అర్చకుడు చిరివెల్లి ప్రవీణ్ శర్మ, హరికిషన్ శర్మ, అజయ్ శర్మ ఆధ్వర్యంలో పూజలు జరిగాయి. గురుస్వామి దోటి వెంకటేశ్ యాదవ్ భక్తులను సమన్వయ పరుస్తూ వ్యాఖ్యానించారు. 18వ పడి జరుపుకుంటున్న స్వాములను భక్తులకు పరిచయం చేశారు. అనంతరం స్వామివారిని కోలహాలంగా నృత్యాలు చేస్తూ ఊరేగింపుగా తీసుకొచ్చి అన్న నైవేద్యం సమర్పించి, పడి వెలిగించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ పెద్ద ఎత్తున జరిగింది. ఈ కార్యక్రమం లో కరపత్రాల ప్రచురణకర్త కుర్ర రాజు, గురు స్వాములు కట్ట అంజయ్య, పులిపాటి ప్రసన్న, బొమ్మరబోయిన వెంకటేశం,కారింగు రామ్మూర్తి,రాపోలు సత్యనారాయణ, అయితరాజు మల్లేష్, రంగన్ బాయ్ వెంకన్న, పన్నాల లింగయ్య, మంచుకొండ సంజయ్, కోయగూర అనిల్, నల్ల సత్యం, బొడ్డు సతీష్, పర్సనబోయిన రాజీవ్, కేసాని శ్రీధర్ రెడ్డి,మోగుదాల దశరథ,బోడ శ్రీకాంత్, లవ్ కుమార్,కన్నెబోయిన నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## 17 మంది బాలలకు రాష్ట్రపతి ముర్ము పురస్కారాల ప్రదానం



**శాసనసభ /హైదరాబాద్** కళ,సంస్కృతి,క్రీడలు తదితర వివిధ రంగాల్లో అసమాన ప్రతిభ చూపించిన 17 మంది బాలలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్మ ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కారాలని గురువారం ప్రదానం చేశారు.యువత ప్రతిభను పోషించడం, ప్రోత్సహించడం ప్రాముఖ్యతను వివరించారు. బాలల ప్రతిభను గుర్తించి, తగిన అవకాశాలు కల్పించడం మన సంప్రదాయంలో ఒక భాగమని సూచించారు.ప్రతి బాలుడు లేదా బాలిక తమ శక్తిని,ప్రతిభను తెలుసు కునేలా ఈ సంప్రదాయాన్ని మరింత బలోపేతం చేయవలసిన అవసరం ఉందన్నారు. విజేతలు ఏడు కేటగిరీల్లో అవార్డులు పొందారు. విజేతల్లో ఏడుగురు బాలురు కాగా, పదిమంది బాలికలు ఉన్నారు. 14 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి వీరిని ఎంపిక చేశారు. వీరికి ఒక్కొక్కరికి మెడల్, సర్టిఫికెట్ ,సైటేషన్ బుక్‌లెట్ ప్రదానం చేయడమైంది.

## ఘనంగా సిపిఐ పార్టీ ఆవిర్భావ వేడుకలు గ్రామ గ్రామాన నిర్వహించాలి
### - మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు.



**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 26 :** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆవిర్భావ వేడుకలను గురువారం మండల కేంద్రంతో పాటు పలుగ్రామాలలో ఘనంగా నిర్వహించుకున్నారు. మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు పతకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఐ పార్టీ 100 వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా గ్రామ గ్రామాన పార్టీ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించాలన్నారు. ఈనెల 30న నల్లగొండ జిల్లా కేంద్రంలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా నలుమూలల నుండి కార్యకర్తలు వేల సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పోలే వెంకటయ్య, ఉజ్జిని అంజల్ రావ్, శేఖరా చారి, లక్ష్మయ్య, శంషాద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ నూతన వెల్ఫేర్ కమిటీ సభ్యునిగా బండి శ్రీరాములు



**ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 26 :** మండల పరిధిలోని పోచారం గ్రామానికి చెందిన బండి శ్రీరాములు ఆర్టీసీ నూతన కమిటీ సభ్యునిగా నియమితుల య్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ నన్ను బర్కత్పురా డిపో కమిటీ సభ్యునిగా ఎన్నిక చేసినందుకు ఆర్ ఎం గారికి డిఎంకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన అన్నారు. కమిటి సభ్యునిగా ఎన్నికైనందుకు మరింత బాధ్యత పెరిగిందన్నారు.

## చింతపల్లి బేతేలు ప్రార్థన మందిరంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు




**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 26 :** చింతపల్లి మండల కేంద్రంలోని బెతెలు ప్రార్థన మందిరంలో క్రీస్తు జన్మదినం సందర్భంగా పాస్టర్ పీటర్, సునీల్ ఆధ్వర్యంలో బుధవారం నాడు ఘనంగా ప్రార్థనలు నిర్వహించారు.కరుణామయుడు, దైవ కుమారుడు, శిలువ యాగం చేసిన మహనీయుడు ప్రేమ స్వరూపుడు అయిన ఏసుక్రీస్తు జన్మదినమైన క్రిస్మస్ పండుగను చింతపల్లి బేతేలు చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు, వాక్యాలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకరికొకరు శుభాకాంక్షలు చెప్పుకున్నారు. ఉదయం నుంచి చర్చిల్లో మత పెద్దలు బైబిల్‌లోని వాక్యాలు చదివి వినిపించడంతోపాటు క్రీస్తు బోధనలను వివరించారు. ఈ కార్యక్రమంలో పురుషోత్తం,మధు, సుధాకర్, సురేష్, వెంకటయ్య, నీలమ్మ, సునీత, సుచరిత, అనిత, రజిత, సంఘం వారందరు పాల్గొన్నారు.

## రెండు ఆటోలను ఢీకొట్టిన కారు
### - ముగ్గురికి తీవ్ర గాయాలు, ఇద్దరు పరిస్థితి విషమం.





**ఇబ్రహీంపట్నం,శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 26 :** మితిమీరిన వేగంతో రెండు ఆటలను ఢీ కొట్టిన కారు బీభత్సం సృష్టించిన సంఘటన ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఇబ్రహీంపట్నం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఇబ్రహీంపట్నం నుండి గుమ్మడవల్లికి ఒక కారు TS05uB5375 వెళ్తుండగా గురునానక్ కాలేజీ వద్దకు చేరుకోగానే సాయంత్రం 6:30 గంటల సమయంలో ఆగపల్లి నుంచి వస్తున్న రెండు ఆటోలను కారు డ్రైవర్ జాగ్రత్తగా నడిపి రెండు ఆటోలను బలంగా ఢీకొట్టడంతో ఆటలలో ప్రయాణిస్తున్న ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి.TS15UF5639 ఆటోలో ప్రయాణిస్తున్న శ్రీను, వెంకటరత్నమ్మ లను వనస్థలిపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారు. మరొక ఆటో TS05UF 8276 లో ప్రయాణిస్తున్న కిషన్, బుజ్జి,నిరోషా పరిస్థితి విషమంగా ఉండడంతో బి.యన్ రెడ్డిలోని లైఫ్ కేర్ ఆస్పత్రిలో చేర్పించడం జరిగింది. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రామకృష్ణ తెలిపారు.

# మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ అకాల మరణం దేశానికి తీరని లోటు

## - ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



**ఇబ్రహీంపట్నం,శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 26 :** ఆనారోగ్యంతో డిల్లిలోని ఎయిమ్స్ ఆసుపత్రిలో తుది శ్వాస విడిచిన భారత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం పట్ల బాధాతప్త హృదయంతో ఇబ్రహీంపట్నం శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి తన సంతాపాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ గారు భారత దేశానికి చేసిన సేవలను కొనియాడారు. 1990ల ప్రారంభంలో ఆర్థిక మంత్రిగా భారతదేశ ఆర్థిక వ్యవస్థను సరళీకృతం చేయడంలో మన్మోహన్ సింగ్ గారు కీలక పాత్ర పోషించారని ఆయన అన్నారు. రూపాయి విలువను తగ్గించడం, పన్నులను తగ్గించడం, ప్రభుత్వరంగ పరిశ్రమలను ప్రైవేటీకరించడం మరియు విదేశీ పెట్టుబడులను ప్రోత్సహించడం వంటి సంస్కరణలు భారతదేశ ఆర్థిక వ్యవస్థ ముఖ చిత్రాన్ని మార్చాయని ఆయన గుర్తు చేశారు. 2004 నుండి 2014 వరకు ప్రధానమంత్రిగా ఆయన నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు భారతదేశ అత్యధిక జిడిపి వృద్ధికి దోహదపడింది గుర్తు చేశారు. దేశ పురోగతికి ఆయన చేసిన సేవలను భారత ప్రభుత్వం గుర్తించి 1987లో పద్మవిభూషణ్ అదేవిధంగా 1993లో యూరోమనీ ద్వారా ఆర్థిక మంత్రి ఆఫ్ ది ఇయర్‌గా సత్కరించిందని అన్నారు. ఇటీవలి కాలంలో భారతదేశం-యుకె సంబంధాలకు ఆయన చేసిన కృషికి లండన్‌లోని ఇండియా-యుకె అచీవర్స్ ఆనర్స్ ద్వారా లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డును ప్రకటించి ఆయనను సత్కరించదని గుర్తు చేశారు. ఈ విషాద సమయంలో డాక్టర్ మన్మోహన్ సింగ్ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. భారతదేశ అభివృద్ధి పట్ల ఆయనకున్న నిబద్ధత, అతని దూరదృష్టి ఆయనలోని నాయకత్వ లక్షణాలు తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉంటాయని అన్నారు. మకుటం లేని ఆ మహామనిషికి స్వర్గ ప్రాప్తి కలుగుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తూ ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి భగవంతున్ని ప్రార్థించారు.

# నేటి రాశి ఫలాలు

## శుక్రవారం 27, డిసెంబర్ 2024




**మేష రాశి :** ఈ రోజు మీకు మిశ్రమ ఫలితాలు ఉంటాయి. కుటుంబ సభ్యులతో సంతోషంగా గడుపుతారు. వ్యాపారంలో లాభాలు ఉంటాయి, కానీ ఖర్చులు కూడా పెరుగుతాయి. ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించండి.

**వృషభ రాశి :** ఈ రోజు మీకు అనుకూలంగా ఉంటుంది. కొత్త అవకాశాలు లభిస్తాయి. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. ప్రేమ జీవితంలో సంతోషం ఉంటుంది.

**మిథున రాశి :** ఈ రోజు మీకు సవాలుగా ఉంటుంది. అనవసర ఖర్చులు మరియు ఒత్తిడికి గురయ్యే అవకాశం ఉంది. సహనంతో ఉండండి మరియు వివాదాలకు దూరంగా ఉండండి.

**కర్కాటక రాశి :** ఈ రోజు మీకు మంచి రోజు. కుటుంబ సభ్యుల మద్దతు లభిస్తుంది. కొత్త ప్రాజెక్టులు ప్రారంభించడానికి అనుకూలమైన సమయం.

**సింహ రాశి :** ఈ రోజు మీకు అనుకూలంగా ఉంటుంది. కొత్త వాహనం లేదా ఆస్తి కొనుగోలు చేసే అవకాశం ఉంది. వ్యాపారంలో లాభాలు ఉంటాయి. ప్రేమ జీవితం ఆనందంగా ఉంటుంది.

**కన్యా రాశి :** ఈ రోజు మీకు మిశ్రమ ఫలితాలు ఉంటాయి. ఉద్యోగంలో ఒత్తిడి ఉంటుంది. ఆర్థిక విషయాల్లో జాగ్రత్తగా ఉండండి. కుటుంబ సభ్యులతో సమయం గడపండి.

**తులా రాశి :** ఈ రోజు మీకు అనుకూలంగా ఉంటుంది. కొత్త పరిచయాలు ఏర్పడతాయి. సమాజంలో గౌరవం పెరుగుతుంది. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది.

**వృశ్చిక రాశి :** ఈ రోజు మీకు సవాలుగా ఉంటుంది. అనారోగ్య సమస్యలు మరియు మానసిక ఒత్తిడికి గురయ్యే అవకాశం ఉంది. యోగా మరియు ధ్యానం చేయండి.

**ధనుస్సు రాశి :** ఈ రోజు మీకు మంచి రోజు. ప్రయాణాలు మరియు వినోద కార్యక్రమాలలో పాల్గొంటారు. కొత్త విషయాలు నేర్చుకోవడానికి ఆసక్తి చూపుతారు.

**మకర రాశి :** ఈ రోజు మీకు మిశ్రమ ఫలితాలు ఉంటాయి. ఉద్యోగంలో మార్పులు జరిగే అవకాశం ఉంది. ఆర్థిక విషయాల్లో జాగ్రత్తగా ఉండండి.

**కుంభ రాశి :** ఈ రోజు మీకు అనుకూలంగా ఉంటుంది. స్నేహితులు మరియు కుటుంబ సభ్యుల మద్దతు లభిస్తుంది. కొత్త ప్రాజెక్టులు ప్రారంభించడానికి అనుకూలమైన సమయం.

**మీన రాశి :** ఈ రోజు మీకు సవాలుగా ఉంటుంది. ఖర్చులు పెరుగుతాయి మరియు మానసిక ఒత్తిడికి గురయ్యే అవకాశం ఉంది. సహనంతో ఉండండి మరియు వివాదాలకు దూరంగా ఉండండి.

# సీవీ ఆనంద్ వ్యాఖ్యల పట్ల సర్వత్రా విమర్శలు రావడంతో ఆయన క్షమాపణ చెప్పారు



**శాసనసభ / హైదరాబాద్ :** హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ ఇటీవల జాతీయ మీడియాపై ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. సంధ్య థియేటర్ ఘటనకు నేషనల్ మీడియా సంస్థలు మద్దతిస్తున్నట్టుగా ఉందని ఆయన అసహనం వెలిబుచ్చారు. అయితే తన వ్యాఖ్యల పట్ల సర్వత్రా విమర్శలు రావడంతో ఆయన క్షమాపణ చెప్పారు. దీనిపై ఓ నెటిజన్ స్పందిస్తూ... చేసిన తప్పును అంగీకరించడం గొప్ప విషయమని, అదే మిమ్మల్ని ప్రత్యేకమైన వ్యక్తిగా నిలబెట్టిందంటూ సీవీ ఆనంద్ ను ఉద్దేశించి ట్వీట్ చేశారు. నరేశ్ అనే వ్యక్తి చేసిన ఆ ట్వీట్ ను సీవీ ఆనంద్ రీట్వీట్ చేస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు."ఎప్పుడైనా నేను తప్పు చేశానని భావిస్తే నా హోంగార్డుకైనా సరే క్షమాపణ చెప్పేందుకు వెనుకాడను. క్రికెట్ ఆడడం అనేది నన్ను మెరుగైన వ్యక్తిగా మలిచింది. నా అహాన్ని వదిలేయడం ద్వారా నేను అందరిలో ఒకడిగా ఉండాలనుకుంటాను. ఓ వ్యక్తిని పరిపూర్ణ మానవుడిగా మలిచేందుకు జట్టుగా కానీ కార్పొరేట్ తరహా విద్యా వ్యవస్థలో ఇటువంటి అవకాశం లేకుండా పోవడం దురదృష్టకరం" అని సీవీ ఆనంద్ తన ట్వీట్ లో పేర్కొన్నారు.

# రోడ్డుపై ఆగిఉన్న కారును ఢీకొట్టిన ద్విచక్ర వాహనం

## - బైకు నడుపుతున్న వ్యక్తి అక్కడికక్కడే మృతి.

**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 26 :** నాగార్జునసాగర్ -హైదరాబాద్ ప్రధాన రహదారిపై రోడ్డుపై ఆగి ఉన్న కారును ద్విచక్ర వాహనం ఢీకొట్టగా వ్యక్తి దుర్మరణం చెందిన సంఘటన చింతపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే 26వ తేదీ (గురువారం) నాడు తోటపల్లి రాములు తండ్రి చంద్రయ్య 39 గొల్లపల్లి గ్రామం. రంగారెడ్డి జిల్లా మంచాల మండల కేంద్రంలోని ఓఫంక్షన్ హాల్ లో సూపర్వైజర్ గా పనిచేస్తూ కుటుంబంతో అక్కడే నివసిస్తున్నాడు. బుధవారం నాడు ఇందిరమ్మ ఇళ్ల గురించి ఫోటో దిగడం కోసం ఉదయం మంచాల గ్రామం నుండి తన హొండా షైన్ ద్విచక్ర వాహనం TS05FK0296 పై గొల్లపల్లి హెచ్ ఓ తాటికలు గ్రామానికి వస్తుండగా ఉదయం 10:30 గంటల ప్రాంతంలో మార్గం మద్యంలోని వింజమూరు శివారులోగల హరి హర క్షేత్రం సమీపంలో ప్రధాన రహదారి పైన TS07JK8703 నెంబర్ గల కారు డ్రైవర్ మూడావత్ ప్రదీప్ తండ్రి మధు రంగారెడ్డి జిల్లా మంచాల మండలం లింగంపల్లి గ్రామ నివాసి



ఎటువంటి ఇండికేటర్స్ వేయకుండా రహదారిపై అజాగ్రత్తగా కారు నిలపడంతో వర్షం కురుస్తుండడంతో ద్విచక్ర వాహనం పై వస్తున్న తోటపల్లి రాములు ఆగి ఉన్న కారును వెనుక నుండి బలంగా ఢీ కొట్టడంతో తలకు ఇతర చోట్ల తీవ్ర గాయాలై రక్తస్రావంతో అక్కడికక్కడే మరణించాడు. ఈ ప్రమాదానికి కారణమైన డ్రైవర్ మధు పై తోటపల్లి రాములు బావమరిది నిడమనూరు గ్రామానికి చెందిన వెలిజర్ల ఆంజనేయులు ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు చింతపల్లి ఎస్సై యాదయ్య తెలిపారు.

# ఘనంగా అటల్ బిహారి వాజ్ పేయి శతజయంతి వేడుకలు

## - రంగారెడ్డి జిల్లా బీజేవైఎం ఎగ్జిక్యూటివ్ మెంబర్ వంగేటి మనోహర్ రెడ్డి.

**ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 26 :** అజాతశత్రువు, భారతరత్న, మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి శత జయంతి సందర్భంగా బుధవారం నాడు తుర్కయంజాల్ లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన రంగారెడ్డి జిల్లా బీజేవైఎం ఎగ్జిక్యూటివ్ మెంబర్ వంగేటి మనోహర్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అటల్ బిహారీ వాజ్ పేయి ఈ దేశం కోసం, ధర్మం కోసం, పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు పాటుపడడమే కాకుండా, ఈ దేశమే కాకుండా ఇతర దేశాల యొక్క నాయకులను సైతం తమ వ్యక్తిగా పిలిపించుకునేటటువంటి ఓ శక్తివంతమైన వ్యక్తిగా ఉండడం,ఇందిరాగాంధీ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు అణుబాంబు ప్రయోగం చేయడాన్ని పార్లమెంటులో హర్షిస్తూ ఇందిరాగాంధీని దుర్గాదేవిగా కీర్తించడం జరిగింది. అంతేకాకుండా రాజీవ్ గాంధీ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు అటల్ బిహారి వాజ్పేయి




గారి ఆరోగ్యం క్షీణించి నప్పుడు తన కోసం రాజీవ్ గాంధీ సొంత ఖర్చులతో అమెరికాలోని ప్రముఖ వైద్యాలయంలో చికిత్స చేయించడం ఇది పాలక పక్షానికి, ప్రతిపక్షాన ఉన్నటువంటి ఆదర్శవంతమైనటు వంటి విషయమని ఆయన దేశానికి చేసిన సేవను కొనియాడారు. ఈ కార్యక్రమంలో తోట విటల్,వరుణ్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

# భారత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ అకాల మరణానికి సంతాపం

## - దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 26 :** ఆనారోగ్యంతో డిల్లిలోని ఎయిమ్స్ ఆసుపత్రిలో తుది శ్వాస విడిచిన భారత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం పట్ల బాధాతప్త హృదయంతో దేవరకొండ శాసన సభ్యులు బాలునాయక్ తన సంతాపాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ గారు భారత దేశానికి చేసిన సేవలను కొనియాడారు. 1990ల ప్రారంభంలో ఆర్థిక మంత్రిగా భారతదేశ ఆర్థిక వ్యవస్థను సరళీకృతం చేయడంలో మన్మోహన్ సింగ్ గారు కీలక పాత్ర పోషించారని ఆయన అన్నారు. రూపాయి విలువను తగ్గించడం, పన్నులను తగ్గించడం, ప్రభుత్వరంగ పరిశ్రమలను ప్రైవేటీకరించడం మరియు విదేశీ పెట్టుబడులను ప్రోత్సహించడం వంటి సంస్కరణలు భారతదేశ ఆర్థిక వ్యవస్థ ముఖ చిత్రాన్ని మార్చాయని ఆయన గుర్తు చేశారు. 2004 నుండి 2014 వరకు ప్రధానమంత్రిగా ఆయన నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు భారతదేశ అత్యధిక GDP వృద్ధికి దోహదపడింది గుర్తు చేశారు. దేశ పురోగతికి ఆయన చేసిన సేవలను భారత ప్రభుత్వం గుర్తించి 1987లో పద్మవిభూషణ్ అదేవిధంగా 1993లో యూరోమనీ ద్వారా ఆర్థిక మంత్రి ఆఫ్ ది ఇయర్‌గా సత్కరించిందని అన్నారు. ఇటీవలి కాలంలో భారతదేశం-యుకె సంబంధాలకు ఆయన చేసిన కృషికి లండన్‌లోని ఇండియా-యుకె అచీవర్స్ ఆనర్స్ ద్వారా లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డును ప్రకటించి ఆయనను సత్కరించదని గుర్తు చేశారు. ఈ విషాద సమయంలో డాక్టర్ మన్మోహన్ సింగ్ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. భారతదేశ అభివృద్ధి పట్ల ఆయనకున్న నిబద్ధత, అతని దూరదృష్టి ఆయనలోని నాయకత్వ లక్షణాలు తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉంటాయని అన్నారు. మకుటం లేని ఆ మహామనిషికి స్వర్గ ప్రాప్తి కలుగుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తూ ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.

# నవంబర్ 14 బాలల దినోత్సవం

## మార్చాలి.. కేంద్రమంత్రి కీలక వ్యాఖ్యలు



**శాసనసభ / హైదరాబాద్ :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో వీర్ బాల్ దివస్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి భారతీయ సాహసయోధులైన సాహిబ్‌జాదా జొరావర్ సింగ్, సాహిబ్‌జాదా ఫతే సింగ్‌లకు ఘన నివాళులర్పించి, వారి త్యాగాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఎన్.రాంచందర్ రావు, పార్టీ సంస్థాగత ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. 1500 ఏండ్ల క్రితం భారతీయత కోసం, ధర్మం కోసం పదవ సిక్కు గురువు శ్రీ గురు గోవింద్ సింగ్ కుమారులైన.. బాబా జోరావర్ సింగ్, బాబా ఫతే సింగ్ బలిదానమయ్యారని తెలిపారు. డిసెంబర్ 26ను వీర్ బాల్ దివస్‌గా గుర్తించడం వారి త్యాగానికి, ధైర్యానికి ఘన నివాళి అని అన్నారు. భారతీయ జనతా పార్టీ తరఫున, తెలంగాణ ప్రజల తరఫున ఆ వీరపుత్రులకు ఘన నివాళు లర్పిస్తున్నామని కిషన్ రెడ్డి తెలిపారు. వారిద్దరు సిక్కుల పథానికి, ధర్మానికి అంకితమై తమ ప్రాణాలను అర్పించి చిన్న వయసులోనే అమరులైన వీరులు అని కొనియాడారు. మన దేశంలో ప్రతి సంవత్సరం నవంబరు 14న బాలల దినోత్సవం జరుపుకుంటాం.. అదేవిధంగా డిసెంబరు 26న వీర్ బాల్ దివస్ వేడుకలు జరుపుకుంటున్నామని అన్నారు. ప్రధానమంత్రి మోడీ వీర్ బాల్ దివస్‌ను యావత్ భారతదేశానికి స్ఫూర్తిదాయకంగా నిర్వహించాలని పిలుపునిచ్చారని పేర్కొన్నారు.

# ముగిసిన ఉప రాష్ట్రపతి పర్యటన



**శాసనసభ / హైదరాబాద్ :** హైదరాబాద్ వచ్చిన ధన్‌ఖడ్‌ను కలిసిన వద్దిరాజు, దామోదర్‌రావు, కే లక్ష్మణ్ ఉప రాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్ రెండు రోజుల పర్యటన గురువారం ముగిసింది. బుధవారం ఆయన భార్యతో కలిసి ప్రత్యేక విమానంలో హైదరాబాద్ వచ్చిన విషయం తెలిసిందే. మెదక్ జిల్లా కౌడిపల్లి మండలంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో జరిగిన రైతు సదస్సులో పాల్గొన్న తర్వాత సాయంత్రం రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం చేగూరులోని కన్హా శాంతివనానికి చేరుకున్నారు. రాత్రి శాంతివనంలోనే బస చేశారు. గురువారం ఉదయం ఎంపీలు వద్దిరాజు రవిచంద్ర, దీవకొండ దామోదర్‌రావు, డాక్టర్ కే లక్ష్మణ్ తదితరులు ఉప రాష్ట్రపతిని మర్యాదపూర్వకంగా కలిశారు. దాదాపు అరగంటపాటు సమకాలీన అంశాలపై చర్చించారు. అనంతరం ఉప రాష్ట్రపతి ఢిల్లీకి వెళ్లడానికి శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్నారు. అక్కడ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఉన్నతాధికారులు ధన్‌ఖడ్ దంపతులకు వీడ్కోలు పలికారు.

# పెద్దచెరువులో భిక్కనూరు ఎస్ఐ సాయికుమార్ మృతదేహం



**శాసనసభ / హైదరాబాద్ :** కామారెడ్డి జిల్లా అడ్లూరు ఎల్లారెడ్డి పెద్దచెరువులో భిక్కనూరు ఎస్ఐ సాయికుమార్ మృతదేహం లభించింది. ఇప్పటికే అదే చెరువులో బీబీపేట పీఎస్‌లో పనిచేస్తున్న కానిస్టేబుల్ శృతి, బీబీపేట సహకార సంఘంలో ఆపరేటర్‌గా పనిచేస్తున్న నిఖిల్ మృతదేహాలు లభించిన విషయం తెలిసిందే. ఎస్ఐతోపాటు శృతి, నిఖిల్ బుధవారం నుంచి కనిపించకుండా పోయారు. వారి వస్తువులు సదాశివనగర్ మండలం అడ్లూర్ ఎల్లారెడ్డి చెరువు ఒడ్డున కనిపించడంతో పోలీసులు గాలింపు చేపట్టారు. ఈ క్రమంలో అర్ధరాత్రి సమయానికి శృతి, నిఖిల్ మృతదేహాలు చెరువులో లభించగా, గురువారం ఉదయం ఎస్ఐ మృతదేహం కూడా దొరికింది. భిక్కనూరు ఎస్సై సాయి కుమార్ సెల్‌ఫోన్ బుధవారం మధ్యాహ్నం 3 గంటల నుంచి స్విచ్‌ఆఫ్ వస్తుండటంతో పోలీసు అధికారులు ఆయన కోసం ఆరా తీయడం ఆరంభించారు. ఇదే క్రమంలో బీబీపేట పీఎస్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న శృతి.. విధులు ముగిసినా ఇంటికి రాకపోవడంతో ఆమె కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదుచేశారు. ఈ క్రమంలో సెల్‌ఫోన్ సిగ్నల్ ఆధారంగా సదాశివనగర్ మండలం అడ్లూర్ ఎల్లారెడ్డి శివారులో ఉన్నట్టు గుర్తించి అక్కడకు వెళ్లారు. చెరువుకట్టపై ఎస్ఐ సొంత కారులో ఫోన్లు, చెప్పులు లభ్యమయ్యాయి. వాటి ఆధారంగా ఎస్ఐ సాయికుమార్, కానిస్టేబుల్ శృతి, కంప్యూటర్ ఆపరేటర్ నిఖిల్‌గా గుర్తించారు. కాగా, వీరు ఆత్మహత్యకు పాల్పడ్డారా లేదా అనే విషయం పోస్టుమార్టం అనంతరం తెలుస్తుందని జిల్లా ఎస్పీ సింధూశర్మ అన్నారు. వారి మృతికిగల కారణాలు ఇంకా తెలియరాలేదని వెల్లడించారు. అయితే గాంధారి మండల కేంద్రానికి చెందిన శ్రుతి బీబీపేటలో కానిస్టేబుల్‌గా పని చేస్తున్నది. మెదక్ జిల్లాకు చెందిన సాయికుమార్ గతంలో బీబీపేట ఎస్సైగా పని చేసి, బదిలీపై భిక్కనూరుకు వచ్చారు. బీబీపేటలో పని చేసిన సమయంలో వీరికి పరిచయం ఏర్పడిందని భావిస్తున్నారు.

# బీసీలంటే లెక్క లేదా..? బీసీ కులగణనపై బీజేపీ వైఖరి చెప్పాలి.. ఎమ్మెల్సీ కవిత డిమాండ్



**శాసనసభ / హైదరాబాద్ :** బీసీ కులగణనపై తమ వైఖరి ఏంటో బీజేపీ పార్టీ చెప్పాలని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఇచ్చిన హామీలు, కామారెడ్డి డిక్లరేషన్ అమలుపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బీజేపీ ఎందుకు నిలదీయడం లేదని ప్రశ్నించారు. గురువారం నాడు కుమ్మరి సంఘం నేతలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను తన నివాసంలో కలిశారు. బీసీలు, ముఖ్యంగా కులవృత్తుల వారు ఎదుర్కొంటున్న సమస్యలను వారు ఎమ్మెల్సీ కవిత దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ%ో% బీసీలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని స్పష్టం చేశారు. కేసీఆర్ కులవృత్తులకు అన్ని విధాలా మద్ధతిచ్చారని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం కులవృత్తులను కుదేలు చేస్తోందని మండిపడ్డారు. ముఖ్యంగా బీసీల సంక్షేమాన్ని, అభివృద్ధిని కాంగ్రెస్ ప్రభుత్వం గాలికొదిలేసిందని ధ్వజమెత్తారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ఇచ్చిన హామీను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరిస్తున్నా%ో% బీజేపీ స్పందించకపోవడం శోచనీయమన్నారు. బీసీలు ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, సర్పంచ్ లు అవ్వడం బీజేపీ పార్టీకి ఇష్టం లేదా అని ప్రశ్నించారు. బీసీ కులగణన విషయంలో ప్రభుత్వం తాత్సారం చేయడం సరికాదని సూచించారు. దేశవ్యాప్తంగా కులగణనకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చట్టం తీసుకొస్తే అన్ని రాష్ట్రాల్లో కులగణన జరుగుతుందని, కానీ కేంద్రం ఆ దిశగా అడుగులు వేయకపోవడం అంటే బీసీలపై ప్రేమ లేనట్లే మనం అర్థం చేసుకోవాలని అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో యునైటెడ్ ఫులే ఫ్రంట్ నాయకులు బొల్ల శివ శంకర్, తెలంగాణ రాష్ట్ర శాలివాన సంఘ నాయకులు దుగుంట్ల నరేష్, నిమ్మలూరి శ్రీనివాస్, రేపాక రాంబాబు, రావులకోల్ ఎన్, తెలంగాణ రాష్ట్ర ఆరెకటిక సంఘం నాయకులు హకీంకారి సురేందర్, జికే జహంగీర్, జీకే పరమేశ్వర్, ఏ వెంకటేశ్వర్, జికే అఖిల బాయి పాల్గొన్నారు.

## సీఎం మీటింగ్ లో జరగనివి కూడా జరిగినట్టు వార్తలు వేస్తున్నారు: దిల్ రాజు

సీఎం రేవంత్ రెడ్డితో మీటింగ్ చాలా బాగా జరిగిందని, 0.5 పర్సెంట్ కూడా నెగిటివిటీ లేదని స్పష్టం చేశారు.ఆయన తెలుగు సినీ ఇండస్ట్రీ పట్ల చాలా సానుకూలంగా ఉన్నారని వివరించారు."ఇవాల్టి సమావేశంలో బెనిఫిట్ షోలు, టిక్కెట్ రేట్ల గురించి అసలు టాపిక్కే రాలేదు. పోలీసులు సంధ్య థియేటర్ దగ్గర జరిగిన వీడియోలు మాకు ప్రదర్శించలేదు. బౌన్సర్స్ విషయాన్ని మాకు డీజీపీ చెప్పారు. ప్రతిదీ జవాబుదారీతనంతో ఉండాలి అని డీజీపీ సూచించారు. హాలీవుడ్ సినిమాలు కూడా హైదరాబాద్ లో షూటింగ్ జరిపేలా అభివృద్ధి చేద్దాం ముఖ్యమంత్రి అన్నారు. హైదరాబాద్ కు ఐటీ, ఫార్మా రంగాలు ఎంత కీలకమో సినీ పరిశ్రమ కూడా అంతే కీలకంగా భావిస్తున్నట్టు సీఎం చెప్పారు. సామాజిక సేవ కార్యక్రమాల్లో సెలబ్రటీలు పాల్గొనాలి అని చెప్పారు. అలాగే, గద్దర్ అవార్డుల కార్యక్రమం FDC తో అనుసంధానంగా జరగాలి అని చెప్పారు.సీఎం గారు చిత్ర పరిశ్రమ భవిష్యత్తు కోసం తన సలహాలు, సూచనలను పంచుకున్నారు. సమావేశానికి హాజరైన ప్రతి ఒక్కరూ ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. మేము ఆయనిచ్చిన సలహాలు, సూచనలపై దృష్టి పెడతాం. తదుపరి సమావేశంలో వివరణాత్మక ప్రతిపాదనను ఆయన ముందు ఉంచతాం" అని అన్నారు.

## సినిమా వారిని భయపెట్టి మంచి చేసుకోవాలనుకోవద్దు: రేవంత్ రెడ్డిపై హరీశ్ రావు ఆగ్రహం

సినిమా వాళ్లను భయపెట్టడం ద్వారా మంచి చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భావించడం సరికాదని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు హితవు పలికారు. పుష్ప-2 సినిమా ప్రీమియర్ షో సందర్భంగా సంధ్య థియేటర్‌లో తొక్కిసలాట జరిగి రేవతి అనే మహిళ మృతి చెందారు. ఆమె కొడుకు శ్రీతేజ్ గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. సికింద్రాబాద్‌లోని కిమ్స్‌లో ఉన్న శ్రీతేజ్‌ను హరీశ్ రావు సహా బీఆర్ఎస్ నేతలు పరామర్శించారు.అనంతరం హరీశ్ రావు మాట్లాడుతూ... శ్రీతేజ్‌కు మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు కిమ్స్ డాక్టర్లు చెప్పారన్నారు. అతను త్వరగా కోలుకోవాలని కోరుకున్నట్లు చెప్పారు. శ్రీతేజ్ తండ్రి భాస్కర్‌కు మనోధైర్యం ఇవ్వాలని కేసీఆర్ చెప్పారని వివరించారు. రేవతి ఆత్మకు శాంతి చేకూరాలని దేవుడిని ప్రార్థిస్తున్నామన్నారు. సంధ్య థియేటర్ ఘటనను ప్రభుత్వం రాజకీయం చేస్తుందని విమర్శించారు.గురుకులాలు, హాస్టళ్లలో మృతి చెందిన వారి కుటుంబాలను సీఎం ఎందుకు పరామర్శించడం లేదని హరీశ్ రావు ప్రశ్నించారు. ఓ మాజీ సర్పంచ్ ఆత్మహత్య చేసుకున్నాడని, అందుకు కారణమైన తన సోదరుడిని సీఎం ఎందుకు అరెస్ట్ చేయించలేదని ప్రశ్నించారు. చట్టం అందరికీ సమానమేనని సీఎం చెబుతున్నారని, మరి తన సోదరుడిపై చర్యలు ఏవి? అని ప్రశ్నించారు.

## నా మార్గదర్శిని కోల్పోయాను: రాహుల్ గాంధీ

మన్మోహన్ సింగ్ ప్రధానిగా దేశాన్ని విశేష పరిజ్ఞానం, సమగ్రతతో నడిపించారని కొనియాడారు. ఆయన మృదు స్వభావం, ఆర్థికశాస్త్రంపై ఆయన లోతైన అవగాహన జాతికి స్ఫూర్తినిచ్చాయని పేర్కొన్నారు. కోట్లాది మంది అభిమానులు ఆయనను అత్యంత గర్వంగా గుర్తుంచుకుంటారని తెలిపారు.కాగా, మన్మోహన్ సింగ్ ఆరోగ్య పరిస్థితి విషమం అని తెలియగానే కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంక గాంధీ హుటాహుటీన ఢిల్లీలోని ఎయిమ్స్ ఆసుపత్రి వద్దకు చేరుకున్నారు. మన్మోహన్ మృతి పట్ల ఆమె తీవ్ర విచారం వ్యక్తం చేశారు. సీనియర్ నేత మృతితో కాంగ్రెస్ పార్టీలో విషాదం నెలకొంది.

## ఆరు గ్యారెంటీలను అటకెక్కించి, ఏడో గ్యారెంటీగా 'ఎమర్జెన్సీ'ని సిఎం అమలు చేస్తున్నారు

ప్రజల్లో వెల్లువెత్తుతున్న వ్యతిరేకతను తట్టుకోలేక.. నిర్బంధం, అణచివేతతో బిఆర్ఎస్ గొంతునొక్కే విఫల యత్నం చేస్తున్నారని మండిపడ్డారు. రోజురోజుకూ పెరిగిపోతున్న నేరాల నియంత్రణలో పూర్తిగా చేతిలెత్తేసి, ప్రధాన ప్రతిపక్షాన్ని ఎలా నియంత్రించాలనే దానిపైనే సర్వశక్తులు ఒడ్డుతున్నారని విమర్శించారు. అక్రమంగా అరెస్టుచేసిన ఎర్రోళ్ళ శ్రీనివాస్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తప్పుడు కేసులతో రాజకీయ ప్రత్యర్థులను భయపెట్టాలని చూసే విష సంస్కృతికి చరమగీతం పాడాలని అన్నారు. బిఆర్ఎస్ పార్టీకి కేసులు కొత్తకాదు, అరెస్టులు అంత కన్నా కాదు.. ఆత్మగౌరవ పోరాటాలతో సాధించుకున్న తెలంగాణలో ఇలాంటి బెదిరింపు చర్యలకు భయపడే వారెవరూ లేరు..జై తెలంగాణ అంటూ కెటిఆర్ వ్యాఖ్యానించారు.

## ఇండ్లు ఇస్తాం,నీళ్ళు ఇస్తాం : మంత్రి పొంగులేటి

వెంటనే స్పందించిన ఆయన మిషన్ భగీరథ ఏఈ సతీష్ కు వారం రోజుల్లో మంచినీటి సౌకర్యం కల్పించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ ఈఈ ఎస్.శ్రీనివాస్,డీఈఈ శ్రీధర్,ఏఈఈ అక్షిత,జెడ్పీ సీఈఓ నాగలక్ష్మి, డీఆర్డీఏ పీడీ విద్యా చందన,ఆర్ అండ్ బీ ఈఈ వెంకటేశ్వరరావు,డీఈఈ శ్రీనివాస్,ఏఈఈ రామిశెట్టి శ్రీనివాస్,డీ ఎం అండ్ హెచ్ ఓ భాస్కర్ నాయక్,ఐటీడీఏ ఏఈఈ ప్రసాదరావు,కాంగ్రెస్ మండల అద్యక్షులు తుమ్మ రాంబాబు,నాయకులు సుంకవల్లి వీరభద్రరావు,జూపల్లి రమేష్,ప్రమోద్,జ్యేష్ట సత్యనారాయణ చౌదరి,మిండ హరిక్రిష్ణ,ఆళ్ళ నాగేశ్వరరావు లు పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబు పల్నాడు జిల్లా పర్యటన ఖరారు..

జనవరి 1వ తేదీన, పెన్షన్ పంపిణీ కార్యక్రమం ,పులిపాడు గ్రామంలో కాకుండా, నరసరావుపేట నియోజకవర్గం, రొంపిచర్ల మండలం అన్నారంలో సీఎం పర్యటిస్తారు అన్న ప్రచారం జరిగింది.. బీసీ సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యే, నరసరావుపేట నియోజకవర్గానికి ప్రాతినిథ్యం వహిస్తున్నారు కాబట్టి, బీసీ నియోజకవర్గంలో పెన్షన్లు పంపిణీ చేయాలన్న ఆలోచనతో, నాయకులు కార్యక్రమాన్ని అక్కడికి మార్చారనేది జరిగిన ప్రచారం.. అక్కడే గ్రామ సభతో పాటు పెన్షన్లు పంపిణీ చేస్తారని ,అధికారులు భావించారు.. గత రెండు రోజులుగా జరుగుతున్న ఈ ప్రచారానికి మళ్లీ ఈరోజు మరొక మార్పు జరిగింది.. తాజాగా నరసరావుపేట మండలం ,ఎలమంద గ్రామంలో ముఖ్యమంత్రి పర్యటిస్తారని అక్కడే పెన్షన్ల పంపిణీ చేస్తారని ప్రచారం జరుగుతుంది.. దీనికి తోడు జనవరి ఒకటో తేదీనకాకుండా, పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని డిసెంబర్ 31 ఉదయాన్నే ,పూర్తి చేయాలన్న ఆలోచనతో, అటు సీఎం కార్యాలయం ,ఇటు టిడిపి నాయకులు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో జిల్లా ఎస్పీ, జిల్లా కలెక్టర్ ఎల్లమంద గ్రామంలో పర్యటించారు.. అక్కడ హెలిప్యాడ్ నిర్మాణానికి అవసరమైన స్థలంతో పాటు, సభా వేదిక ఎక్కడ ఏర్పాటు చేయాలన్న అంశంపై కూడా సమీక్ష జరిపారు.

# దేశం విశిష్ట నాయకుడిని కోల్పోయింది: మన్మోహన్ మృతి పట్ల ప్రధాని మోడీ




శాసనసభ / హైదరాబాద్: మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ సందర్భంగా మన్మోహన్ సింగ్‌తో తనకున్న అనుబంధాన్ని ప్రధాని మోడీ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. దేశం ఒక విశిష్ట నాయకుడిని కోల్పోయిందని ఆయన వ్యాఖ్యానించారు.భారతదేశం తన అత్యంత విశిష్ట నాయకులలో ఒకరైన డాక్టర్ మన్మోహన్ సింగ్ జీని కోల్పోయినందుకు సంతాపం వ్యక్తం చేశారు ప్రధాని మోడీ. నిరాడంబరమైన మూలాల నుంచి వచ్చినప్పటికీ.. క్రమంగా ఎదిగి, గౌరవనీయమైన ఆర్థికవేత్తగా ఎదిగాడు. అతను ఆర్థిక మంత్రిగా సహా వివిధ ప్రభుత్వ పదవులలో పనిచేశారు. సంవత్సరాలుగా మన ఆర్థిక విధానంపై బలమైన ముద్ర వేశారు. పార్లమెంట్‌లో ఆయన చేసిన జోక్యాలు కూడా తెలివైనవి. మన ప్రధానిగా ప్రజల జీవితాలను మెరుగుపరిచేందుకు మన్మోహన్ సింగ్ విస్తృతంగా కృషి చేశారని మోడీ ప్రశంసించారు.తాను గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనూ మన్మోహన్ సింగ్‌ను పలుమార్లు కలిసినట్లు తెలిపారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ జీ, నేను ఆయన ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు, నేను గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు క్రమం తప్పకుండా పరస్పరం సంభాషించాము. మేము పాలనకు సంబంధించిన వివిధ విషయాలపై విస్తృతమైన చర్చలు జరిపాము అని నరేంద్ర మోడీ గుర్తు చేసుకున్నారు.మన్మోహన్ సింగ్‌లో జ్ఞానం, వినయం ఎల్లప్పుడూ కనిపించేవని ప్రధాని మోడీ అన్నారు. ఈ దుఃఖ సమయంలో, నా ఆలోచనలు డాక్టర్ మన్మోహన్ సింగ్ జీ కుటుంబం, ఆయన స్నేహితులు, అసంఖ్యాక అభిమానులతో ఉన్నాయి. ఓం శాంతి అని సోషల్ మీడియా వేదికగా ప్రధాని మోడీ పేర్కొన్నారు.మన్మోహన్ సింగ్ మృతి పట్ల కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. భారత మాజీ ప్రధాని, కాంగ్రెస్ సీనియర్ నేత డాక్టర్ మన్మోహన్ సింగ్ పరమపదించారని తెలిసి తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నాను. గత కొంతకాలంగా వృద్ధాప్య సంబంధిత సమస్యలతో బాధపడుతున్న డాక్టర్ మన్మోహన్ ఢిల్లీ ఏయిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కాసేపటి క్రితం కన్నుమూశారని తెలిసిందన్నారు.రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్‌గా, ప్రణాళికా సంఘంలో కీలక బాధ్యతల్లో, యూజీసీ చైర్మన్‌గా, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రిగా వారు దేశానికి వన్నెతీసుకొచ్చారు. పీవీ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు, దేశ ఆర్థిక మంత్రిగా.. దేశంలో సంస్కరణలు తీసుకురావడంలో వారు పోషించిన పాత్రను దేశం ఎప్పటికీ గుర్తుంచుకుంటుంది. 2019లో నేను పార్లమెంటు సభ్యుడిగా ఉన్న సమయంలో వారు అప్పుడప్పుడూ పార్లమెంటు వీల్ చైర్లో రావడం నాకు గుర్తుంది. పార్లమెంటు సభ్యుడిగా వారి అంకితభావానికి ఇది నిదర్శనం. మేధావి, మితభాషి, సౌమ్యుడు, స్థిత ప్రజ్ఞత కలిగిన నేతగా.. మన్మోహన్ సింగ్ మన యువతరానికి ఆదర్శం అని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు.మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు. నిరాడంబర జీవితం, దేశం పట్ల వారి అంకిత భావం భావితరాలకు స్ఫూర్తి దాయకం. ఆ మహనీయుని ఆత్మకు శాంతి సద్గతులు ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను అని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.కాగా, మాజీ ప్రధానమంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత మన్మోహన్ సింగ్ (92) గురువారం రాత్రి కన్నుమూశారు. గురువారం సాయంత్రం తీవ్ర అస్వస్థతకు గురికావడంతో ఆయనను ఢిల్లీలోని ఎయిమ్స్ ఆస్పత్రికి తరలించారు. అత్యవసర విభాగంలో చికిత్స పొందుతూ ఆయన తుదిశ్వాస విడిచారు. కాగా, కేంద్ర ప్రభుత్వం అధికారిక లాంఛనాలతో మన్మోహన్ సింగ్ అంత్యక్రియలను నిర్వహించనుంది. వారంపాటు సంతాప దినాలను కేంద్రం ప్రకటించింది.

## సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపాదనకు సీడబ్ల్యూసీ ఆమోదం



శాసనసభ / హైదరాబాద్: కర్ణాటకలోని బెళగావిలో గురువారం జరిగిన సీడబ్ల్యూసీ సమావేశానికి తెలంగాణ నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ హాజరయ్యారు.కాగా, జనగణనలో కులగణన చేయాలని సీఎం రేవంత్ రెడ్డి చేసిన ప్రతిపాదనకు సీడబ్ల్యూసీ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి సమావేశంలో మాట్లాడారు.దేశంలో త్వరలో పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజన జరిగే అవకాశాలున్నాయన్నారు. జనాభా ప్రాతిపదికన జరిగితే దక్షిణాది రాష్ట్రాల్లో సీట్ల పెంపు తక్కువగా ఉండి నష్టపోయే పరిస్థితి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై ఏఐసీసీ వ్యూహాత్మకంగా ఆలోచించాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. నియోజకవర్గాల సంఖ్య పెంపు విషయంలో దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరగకుండా అత్యంత జాగ్రత్తగా ముందడుగు వేయాలన్నారు.చట్ట సభల్లో మహిళా బిల్లును కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలోనే ప్రవేశపెట్టి ఒక కొలిక్కి తీసుకొచ్చామని సీఎం రేవంత్ చెప్పారు. ఈ నేపథ్యంలో ఆ బిల్లుపై మనం ఎక్కువగా ప్రచారం చేయాలని సూచించారు. మహిళా బిల్లుతో బీజేపీ వారికి అనుకూలంగా రిజర్వేషన్లు చేసుకునే అవకాశాలు ఉంటాయని చెప్పారు. ఆ విషయంలో కాంగ్రెస్ అత్యంత అప్రమత్తంగా ఉండాలన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కులగణన దేశంలోని ఇతర రాష్ట్రాలకు మార్గదర్శకంగా నిలిచిందన్నారు సీఎం రేవంత్. కేంద్ర ప్రభుత్వం వచ్చే ఏడాది చేయబోతున్న జనగణనలో దేశ వ్యాప్తంగా కులగణన కూడా చేపట్టాలని కాంగ్రెస్ డిమాండ్ చేసి పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ విషయంలో సీడబ్ల్యూసీ ఒక తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు.సీడబ్ల్యూసీ సమావేశంలో టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. జనగణనలో కులగణన చేయాలని సీఎం రేవంత్ ప్రతిపాదనకు సీడబ్ల్యూసీ ఆమోదం తెలిపిందన్నారు. 100 ఏళ్ల క్రితం బెల్లామ్‌లో మహాత్మా గాంధీ ఏఐసీసీ అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. ప్రపంచ వ్యాప్తంగా గాంధీ చెప్పిన సిద్ధాంతాలను ఆచరిస్తున్నారని చెప్పారు.కులాలు, మతాల పేరిట రాజకీయం చేసి లబ్ధి పొందాలని బీజేపీ ప్రయత్నిస్తోందని మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపించారు. దేశాన్ని విభజించి పాలించు అన్నది బీజేపీ ఎత్తుగడ. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణనకు దేశవ్యాప్తంగా ప్రాధాన్యం. రాహుల్ గాంధీ ఆలోచనలతో ప్రభుత్వం కుల గణన చేపట్టింది. తెలంగాణలో 90 శాతం కులగణన పూర్తయింది. రాజ్యాంగాన్ని, చరిత్రను తిరిగిరాయలని బీజేపీ ప్రయత్నిస్తోంది. కాంగ్రెస్ పార్టీ చరిత్ర కారుల, త్యాగ పురుషుల జీవిత చరిత్రలు నేటి తరానికి వివరించాలన్నారు మహేశ్ కుమార్ గౌడ్.

## ఇంతమంది అబార్షన్లు చేయించుకుంటున్నారా..?



శాసనసభ / హైదరాబాద్: భారతదేశంలో గర్భస్రావాలు ఒక సంక్లిష్ట సామాజిక, ఆరోగ్య సమస్య. చట్టబద్ధంగా అనుమతించబడినప్పటికీ, అనేక కారణాల వల్ల మహిళలు గర్భస్రావాలకు పాల్పడుతున్నారు. దాదాపు ఏడాదికి కోటి మందికి పైగానే గర్భస్రావాలు చేయించుకుంటారని తెలుస్తోంది. వీటిలో ఆర్థిక ఇబ్బందులు, అవాంఛిత గర్భం, ఆరోగ్య సమస్యలు, సామాజిక ఒత్తిళ్లు మొదలైనవి ఉన్నాయి. 53 శాతం మంది అమ్మాయిలు ప్రైవేట్ హెల్త్ సెక్టార్‌లో అబార్షన్లు చేయించుకున్నాం అని చెప్పగా.. 20 శాతం మంది పబ్లిక్ సెక్టార్లో చేయించుకున్నట్లు వెల్లడించారు.

ఇక 27 శాతం మంది మహిళలు తాము ఇళ్లలోనే గర్భస్రావం చేసుకున్నామని తెలిపారు.భారతదేశంలో గర్భస్రావాల సంఖ్యకు అధికంగానే జరుగుతున్నట్టు లెక్కలు చెబుతున్నాయి. చాలా గర్భస్రావాలు నమోదు చేయబడటం లేదు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో మరియు చట్టవిరుద్ధంగా జరుగుతున్నాయి.శృంగారం సమయంలో సెఫ్టీ పద్ధతులు పాటించకపోవడం, సెక్స్‌పై సరైన అవగాహన లేకపోవడంతో అవాంఛీత గర్భాలు వస్తున్నాయి.

**కారణాలు:** అవాంఛిత గర్భం అత్యంత సాధారణ కారణం.గర్భిణి లేదా గర్భంలోని శిశువుకు సంబంధించిన ఆరోగ్య సమస్యలు కూడా గర్భస్రావానికి దారితీస్తాయి.వివాహం కాని గర్భం, వయస్సు, లింగం వంటి సామాజిక ఒత్తిళ్లు కూడా గర్భస్రావాలకు కారణమవుతాయి.పేదరికం మరియు ఆర్థిక ఇబ్బందులు కూడా గర్భస్రావాలకు దోహదపడతాయి.

**సమస్యలు:** చాలా మంది మహిళలు అనధికారిక క్లినిక్‌లలో గర్భస్రావాలు చేయించుకుంటారు, ఇది ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది.గర్భస్రావం గురించి సమాజంలో ఇంకా చాలా తప్పుడు భావనలు ఉన్నాయి. కొన్ని రాష్ట్రాల్లో గర్భస్రావంపై కఠినమైన చట్టాలు ఉన్నాయి.

## ఇకపై బెనిఫిట్ షోలు ఉండవు సినీ ప్రముఖులకు తేల్చి చెప్పిన సీఎం

తెలంగాణ ప్రభుత్వం, సినీ పరిశ్రమకు మధ్య గ్యాప్ ఉందనే అపోహలున్నాయన్నారు. సినీ పరిశ్రమ అంశాలను తెలంగాణ ప్రభుత్వం దృష్టికి తెచ్చామని చెప్పారు. తెలుగు సినీ పరిశ్రమను ప్రపంచవ్యాప్తంగా చేయడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. తెలుగు సినీ పరిశ్రమ అంశాలను మరోసారి భేటీలో చర్చిస్తామన్నారు. టికెట్ ధరలు, బెనిఫిట్ షోలు అనేవి చిన్న విషయాలని దిల్ రాజు పేర్కొన్నారు. ఎఫ్‌డీసీ ఆధ్వర్యంలో సీఎంతో భేటీ జరిగిందన్నారు.తెలుగు సినిమాలకు జాతీయ స్థాయిలో స్పందన వస్తోందని ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు తెలిపారు. తెలుగు సినిమాను ప్రపంచస్థాయికి తీసుకెళ్లాలని రేవంత్ రెడ్డి చెప్పారని వివరించారు. సినీ పరిశ్రమ, ప్రభుత్వం కలిసి పని చేయాలని రేవంత్ రెడ్డి చెప్పారన్నారు. హైదరాబాద్‌లో హాలీవుడ్ చిత్రీకరణలు జరిగేందుకు సలహాలు కోరారన్నారు. చిత్రీకరణలకు ప్రభుత్వం తరఫున చేయాల్సిన ఏర్పాట్ల గురించి అడిగారని దిల్ రాజు చెప్పారు. ఎఫ్‌డీసీలో చర్చించి తెలంగాణ ప్రభుత్వానికి సూచనలు ఇస్తామని దిల్ రాజు వెల్లడించారు.

**సీఎంతో మాట్లాడిన సినీ ప్రముఖులు :** హైదరాబాద్ ప్రపంచ సినిమా రాజధాని కావాలి : ప్రభుత్వం మూలధన పెట్టుబడులు కల్పిస్తేనే మన సినీ పరిశ్రమ ప్రపంచ స్థాయికి ఎదిగిందని సీఎంతో సినీ హీరో నాగార్జున తెలిపారు. హైదరాబాద్ ప్రపంచ సినిమా రాజధాని కావాలనేది మా కోరిక అని చెప్పారు. యూనివర్సల్ లెవల్‌లో స్టూడియో సెటప్‌లు ఉండాలన్నారు. సీఎంతో దర్శకుడు త్రివిక్రమ్ మాట్లాడుతూ.. మర్రి చిన్నారెడ్డి, అక్కినేని వల్లే పరిశ్రమ హైదరాబాద్ కు వచ్చిందని గుర్తు చేశారు.

**అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్ జరగాలి :** అందరూ సీఎంలు సినీ పరిశ్రమను బాగానే చూసుకున్నారని దిగ్గజ దర్శకుడు రాఘవేంద్రరావు తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం సినీ పరిశ్రమను బాగా చూసుకుంటోందన్నారు. హైదరాబాద్‌లో అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్ నిర్వహించాలని కోరుతున్నామని రాఘవేంద్రరావు సీఎం రేవంత్ రెడ్డికి సూచించారు. ఎఫ్‌డీసీ ఛైర్మన్‌గా దిల్ రాజును నిర్మించడంపై సినీ పరిశ్రమ హర్షం వ్యక్తం చేస్తోందని సీఎంతో తెలిపారు.

**సంధ్య థియేటర్ ఘటన మమ్మల్ని బాధించింది :** ఎన్నికల ఫలితాల మాదిరిగానే సినిమా రిలీజ్ ఫస్ట్ డే ఉంటుందని సీనియర్ నటుడు మురళీమోహన్ అన్నారు. సంధ్య థియేటర్ ఘటన మమ్మల్ని బాధించిందన్నారు. సినిమా రిలీజ్‌లో పోటీ వల్లే ప్రమోషన్ కీలకంగా మారిందని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ ఉండటం వల్ల ప్రమోషన్ విస్తృతంగా చేస్తున్నామని సీఎంతో మురళీమోహన్ వివరించారు.

**చిన్న విషయాలను పట్టించుకోవద్దు :** నేను చిన్నప్పటి నుంచి పరిశ్రమను చూస్తున్నానని, హైదరాబాద్‌ను మరో స్థాయికి తీసుకెళ్లాలని నిర్మాత శ్యాంప్రసాద్ రెడ్డి కోరారు. చిన్న చిన్న విషయాలను పట్టించుకోవద్దని సీఎంతో నిర్మాత శ్యాంప్రసాద్ రెడ్డి తెలిపారు.

**ప్రభుత్వంపై మాకు పూర్తి నమ్మకం ఉంది :** ప్రభుత్వంపై మాకు పూర్తిస్థాయిలో నమ్మకం ఉందని నిర్మాత దగ్గుబాటి సురేశ్ బాబు తెలిపారు. ప్రభుత్వం సాయంతోనే ఆ రోజుల్లో సినీ పరిశ్రమ చెన్నై నుంచి హైదరాబాద్‌కు వచ్చిందని గుర్తు చేశారు. నెట్‌ఫ్లిక్స్, అమెజాన్ సహా అన్ని ఏజెన్సీలకు హైదరాబాద్‌నే కేరాఫ్ అడ్రస్‌గా ఉండాలని సూచించారు. హైదరాబాద్‌ను ఇంటర్నేషనల్ ఫిల్మ్ డెస్టినేషన్ చేయాలనేది మా కల అని సీఎంతో నిర్మాత దగ్గుబాటి సురేశ్ బాబు తెలిపారు.

**భేటీలో పాల్గొన్న సినీ ప్రముఖులు :** అల్లు అరవింద్, సురేశ్‌బాబు, మైత్రి రవి, నవీన్, నాగవంశీ, సి. కల్యాణ్, గోపీ ఆచంట, శ్యామ్ ప్రసాద్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, నాగార్జున, వెంకటేశ్, నితిన్, కిరణ్ అబ్బవరం, సిద్ధూ జొన్నలగడ్డ, త్రివిక్రమ్, కొరటాల శివ, వంశీ పైడితల్లి, అనిల్ రావిపూడి, బోయపాటి శ్రీను, వీర శంకర్, హరీశ్ శంకర్, ప్రశాంత్ వర్మ, సాయి రాజేశ్, వశిష్ఠ, బీవీఎస్ ప్రసాద్, కె.ఎల్. నారాయణ, రాఘవేంద్రరావు, మురళీమోహన్, స్రవంతి రవి కిశోర్, యూవీ వంశీ, రామ్ పోతినేని, కల్యాణ్ రామ్, శివ బాలాజీ, అడవి శేషు, వరుణ్ తేజ్, సాయి ధరణ్ తేజ్, బలగం వేణు, వి. విజయేంద్ర ప్రసాద్, పవర్ బాబీ, వేణు శ్రీరామ్, డీవీవీ దానయ్య, చినబాబు, తదితరులు సీఎంతో చర్చిస్తున్నట్లు సమాచారం.

## 2028 నాటికి ఆర్థిక ప్రగతిలో భారత్ మూడో స్థానం

2028 నాటికి ఆర్థిక ప్రగతిలో భారత్ మూడో స్థానంలో ఉండాలన్న లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం పనిచేస్తోందని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ చెప్పారు. గురువారం నారాయణపేట జిల్లా నర్వ మండలం రాయికోడ్ గ్రామంలో ఆ యన ఎంపీ డీకే అరుణతో కలిసి పర్యటించారు. ఈ సందర్భం గా మంత్రి బండి సంజయ్‌కుమార్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. దేశవ్యాప్తంగా 112 జిల్లాల్లోని 500 బ్లాకుల్లో సంపూర్ణత అభియాన్ కార్యక్రమాల అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఆయా గ్రామాల్లో పర్యటించి ప్రజల బాగోగులు చూసుకుం టామన్నారు. అభివృద్ధి చెందిన మండలాలకు దీటుగా ఆయా గ్రామాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామన్నారు. నారాయ ణపేట జిల్లాలో 10 ఆస్పిరేషన్ బ్లాకులు ఉన్నాయని, వెనుకబ డిన జిల్లాల అభివృద్ధే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని ఈ ప్రక్రియను మరింత పటిష్టం చేసేందుకు ఇంకా క్షేత్రస్థాయిలో పరిశీలించేం దుకు కేంద్రం ఈ నిర్ణయం తీసుకున్నదన్నారు. నీతి ఆయోగ్ ద్వారా క్షేత్రస్థాయిలో పరిశీలన జరుగుతుందన్నారు. సమావేశం లో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పాల్గొన్నారు. అంతకుముం దు ఆయన రాయికోడ్ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం, హెల్త్ సబ్‌సెంటర్, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు.

## గ్రూప్-1 ఫలితాలకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్

అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టులో తమ పిటిషన్లపై విచారణ జరిగే వరకు పరీక్షలు వాయిదా వేయాలని ప్రభు త్వాన్ని గ్రూప్1 అభ్యర్థులు కోరారు.పరీక్షలను వాయిదా వేసే ప్రసక్తే లేదని సిఎం రేవంత్ రెడ్డి తేల్చిచెప్పారు. దీంతో అభ్యర్థులు చివరి నిమి షంలో సుప్రీం కోర్టులో పిటిషన్ వేశారు. ఆఖరి నిమిషంలో పరీక్షలను వాయిదా వేయలేమని సుప్రీం కూడా తేల్చిచెప్పింది. హైకోర్టులో దీనిపై తేల్చుకోవాలని సూచించింది.ఆ తరువాత రేవంత్ రెడ్డి ప్రభుత్వం గ్రూప్-1 పరీక్షలను యధావిధిగా నిర్వహించింది. హైకోర్టులో గ్రూప్1 అభ్యర్థులు వేసిన పిటిషన్‌పై గురువారం విచారణకు వచ్చింది. గ్రూప్-1 ఫలితాలను ఆపాలన్న అభ్యర్థుల పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేస్తూ నిర్ణ యం తీసుకుంది. అంతకు ముందుగా గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలను రద్దు చేయాలంటూ గ్రూప్1 అభ్యర్థులు హైకోర్టు సింగిల్ బెంచ్‌లో పిటిషన్ దాఖలు చేయగా ఆ పిటిషన్‌ను సింగిల్ బెంచ్ కొట్టివేసింది. రెండు రోజులకే సింగిల్ బెంచ్ తీర్పును సవాల్ చేస్తూ అభ్యర్థులు డివిజన్ బెంచ్‌లో పిటిషన్ వేయగా సింగిల్ బెంచ్ తీర్పుతో ఏకీభవించిన డివిజన్ బెంచ్ కూడా వారి పిటిషన్‌ను కొట్టివేసింది. ఈ క్రమంలో పరీక్షలకు అడ్డంకులు తొలగడంతో ప్రభుత్వం ఈఏడాది అక్టోబర్ 21 నుంచి 27 వరకు గ్రూప్ -1 మెయిన్ పరీక్షలు నిర్వహించింది. అయితే రిజర్వేషన్లు తేలేంతవరకు గ్రూప్-1 పరీక్షల ఫలితాలను ఆపాలంటూ అభ్యర్థులు మరోసారి హైకోర్టును ఆశ్రయించగా వారి పిటిషన్ కొట్టివేసింది.

PMR Publication,Thurkayamjal 4-136/12, 9100900918